
జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 240 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 01 - ఫిబ్రవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba

## టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం..



తిరుమల, జనవరి 31: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించుకుని ఏర్పాట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ..

## డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం



మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్

విద్యా సంవత్సరం ప్రారంభంలోపే నియామకాలు పూర్తి

అమరావతి : ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ

## విద్యా ఉపాధి రంగానికి కేటాయింపులు పెంచుతారా..?



2025 కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మోదీ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి 11వ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. కేంద్ర రాబోయే బడ్జెట్‌లో విద్య, ఉపాధి రంగానికి భారీగా కేటాయింపులు చేస్తారని ఆశిస్తున్నారు. ఈ రెండు రంగాలు దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాకుండా సాధారణ పౌరుడి జీవనశైలిని సైతం ప్రభావితం చేస్తాయి. విద్య, ఉపాధి రంగాలకు సంబంధించి బడ్జెట్ నుంచి ఏం ఆశిస్తున్నారో ఓసారి తెలుసుకుందాం..!

## భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం.. రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు



ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

# రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు

కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు...

నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన



అమరావతి : సీఎం చంద్రబాబు కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్ లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై కృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

## ఉద్యోగాలే ఉద్యోగాలు.. యువతకు ఏపీ ప్రభుత్వం బంపర్



- ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే
- విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.

అమరావతి, జనవరి 31: డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు.

## సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు చుక్కెదురు..



అమరావతి, జనవరి 31: గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం నిరాకరించింది. అయితే గతంలో ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో తమ వద్దకు రావాల్సిన అవసరం లేదని.. కింద కోర్టుకు వెళ్లాలంటూ వారికి ఏపీ హైకోర్టు సూచించింది. దాంతో ఈ హైకోర్టు ఉత్తర్వులపై ఈ దాడితో ప్రమేయం ఉందని భావిస్తున్న 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో తాము సైతం జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం స్పష్టం చేసింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు.. ముందస్తు బెయిల్ కోసం ట్రయిల్ కోర్టునే ఆశ్రయించాలని వారికి జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేకాదు..

## కాంగ్రెస్ ఆరోపణల్లో నిజం లేదు.. కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు

- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం
- నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్
- "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని..
- తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు.



హైదరాబాద్, జనవరి 31: నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని..

## మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న సీఎం

బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని వెల్లడి

అధికారంలోకి వచ్చిన 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్న సీఎం

మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి దాదాపు రూ. 16 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.




తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును పెంచామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అంతేకాకుండా, మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి దాదాపు రూ. 16 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. గతంలో నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ, నియామక ప్రక్రియ సంవత్సరాల తరబడి కొనసాగేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,

## దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది : ప్రధాని మోదీ



- మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని..
- ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం
- కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ

ఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఎంపీలంతా పార్లమెంట్‌కు చేరుకున్నారు.

## నేను కొడితే మామూలుగా ఉండదు : రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్




- మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్న కేసీఆర్
- రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని విమర్శ
- ఎవడో చెప్పిన మాటలు విని ప్రజలు ఓటేశారని వ్యాఖ్య
- రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే నిలిచిపోయాయని కేసీఆర్ విమర్శించారు.
- రేంవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీరియస్ వార్నింగ్

హైదరాబాద్ : రేంవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను మౌనంగా, గంభీరంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకు ఉన్న అలవాటు అని చెప్పారు. ఫిబ్రవరి నెల చివర్లో భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో పోల్చిన రేవంత్ రెడ్డి!

కేసీఆర్ బలంగా కొట్టడం కాదు, ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలన్న రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆగ్రహం

ప్రజలు తిరస్కరించినా బుద్ధి రాలేదని విమర్శ



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొడితే బలంగా కొడతానని కేసీఆర్ అంటున్నారని, కానీ ఆయన ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. "అసలు నువ్వు ఊగుతున్నావా? తూలుతున్నావా?" అని వ్యంగ్యంగా అన్నారు. "నాకు, కేసీఆర్‌కు పోల్ పెడితే (సోషల్ మీడియాలో) ఆయనకే ఎక్కువ ఓట్లు వచ్చాయట. సల్మాన్ ఖాన్, రాఖీ సావంత్‌కు పోల్ పెడితే రాఖీకే ఎక్కువ ఓట్లు వస్తాయి. అంత మాత్రాన సల్మాన్ ఖాన్ స్టార్ కాకుండా పోతాడా?" అని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. రైతుబంధు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు. ధనిక రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్‌లా మాట ఇచ్చి ఎగ్గొట్టేవాడిని కాదని, ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు.

# మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న సీఎం

మొదటి పేజీ తరువాయి

కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. విశ్వవిద్యాలయాలను పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపకులపతులను నియమించి, ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును పెంచామని పేర్కొన్నారు. 21 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విద్యపై చేసే ఖర్చు, భవిష్యత్తుకు పెట్టుబడి అని ఆయన అన్నారు. విద్యాశాఖను తన ఆధీనంలోనే ఉంచుకొని నిత్యం సమీక్షిస్తున్నానని చెప్పారు. మొగిలిగిద్ద పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన అన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. డీఎస్సీ ప్రక్రియ మార్చిలో ప్రారంభించి విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపే పూర్తి చేస్తామని తెలిపారు. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండడం తెలిసిందే. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ నియామకాలు చేపట్టింది తామేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతోందని, విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో టీచర్ల అభిప్రాయాలు ఉంటాయని వివరించారు. విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలు వింటున్నారని, ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకువస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. విద్యా వ్యవస్థలో అనాలోచిత నిర్ణయాలు తీసుకోకూడదని, అందుకే తమ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో భాగస్వాములతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు: రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో జహీరాబాద్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో హరీశ్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే నిలిచిపోయాయని కేసీఆర్ విమర్శించారు. కాళేశ్వరం, బసవేశ్వరం, సంగమేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రభుత్వం ఎందుకు ఆపిందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుపై దండయాత్ర చేయాలని హరీశ్ రావుకు చెపుతున్నానని అన్నారు. ఎవడో చెప్పిన మాటలు నమ్మి ప్రజలు ఓటు వేశారని... తెలంగాణకు మంచి గుణపాఠం జరిగిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కైలాస ఆటలో పైకి పోయిన తర్వాత పెద్ద పాము మింగినట్టు రాష్ట్ర పరిస్థితి తయారయిందని అన్నారు. కరోనా సమయంలో కూడా తాను రైతు బంధు ఇచ్చాని, రైతుల కోసం ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చానని... ఇప్పుడు అంతా గంగలో కలిసిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టిందని... రాజకీయాల కోసం పుట్టింది కాదని అన్నారు.

# దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది : ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

# విద్యా ఉపాధి రంగానికి కేటాయింపులు పెంచుతారా..?

మొదటి పేజీ తరువాయి

పీఎం విద్యాలక్ష్మి యోజనతో విద్యార్థులకు ఆర్థిక సాయం

దేశవ్యాప్తంగా విద్యార్థులు, పరిశోధకులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సైతం సాధారణ బడ్జెట్‌పై భారీగానే ఆశలు పెట్టుకున్నారు. మోదీ సర్కారు గత కొద్ది సంవత్సరాలుగా విద్య, ఉపాధి, నైపుణాభివృద్ధికి బడ్జెట్‌ను పెంచుతూ వచ్చింది. 2024లో ఈ రంగానికి రూ. 1.48లక్షల కోట్లు కేటాయించింది. అందులో అత్యధికంగా రూ. 73,498 కోట్లు పాఠశాల విద్య, అక్షరాస్యత కోసం కేటాయించింది. గత బడ్జెట్‌లో ఉన్నత విద్య కోసం రూ. 10లక్షల వరకు రుణాలకు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ పథకాన్ని 2024 నవంబర్ 6న మంత్రివర్గం ఆమోదించింది. ఇందు కోసం కొత్తగా పోర్టల్‌ను సైతం సిద్ధం చేసింది. స్కీమ్‌లో విద్యార్థులకు ఎలాంటి ష్యూరిటీ లేకుండా రూ. లక్ష నుంచి రూ. 10లక్షల వరకు రుణం తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం దాదాపు 22లక్షల మంది విద్యార్థులు రుణం ఇవ్వనున్నది.

ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు..

పరిశోధనలతో పాటు ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. నవంబర్ 2024లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకుల కోసం 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' పేరు కొత్త పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకంలో దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 6300 ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలలోని 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు శాస్త్రవేత్తలకు ప్రయోజనం చేకూరనున్నది. రూ. 6వేలకోట్ల భారీ బడ్జెట్‌ను స్కీమ్‌కు కేటాయించింది. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్లతో సమన్వయం చేస్తారు. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనున్నది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది. ఈ పథకం మొత్తం డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్ధిని పొందేలా చూడడంతో పాటు ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని కేంద్రం ఆశిస్తున్నది.

సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తులు



ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా విద్యార్థులు బడ్జెట్ గురించి తమ విజ్ఞప్తులు కేంద్రమంత్రి ముందుంచారు. ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రత్యేక కానుకలు ఆశిస్తున్నట్లుగా తెలిపారు. దాంతోనే తాము చదువు'కొనే' పరిస్థితి తప్పుతుందని.. ఎలాంటి ఆటంకాలు లేకుండా చదువులను పూర్తి చేసుకోగలుగుతామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. గత కొద్ది సంవత్సరాలుగా బడ్జెట్‌లో విద్య, ఉన్నత విద్యకు కేటాయింపులు పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఉపాధిరంగం, డిజిటిల్ యుగం డిమాండ్లను తీర్చేందుకు మరింత కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. నాణ్యమైన విద్యను అందించడం వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి ని పెంచవడం అవసరమని చెబుతున్నారు.

## విద్య డిజిటలైజేషన్

ఈ సారి కేంద్రం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో కేంద్రం ఎడ్యుకేషన్ డిజిటలైజేషన్‌కు ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహమ్మారి తర్వాత ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విధానం పెరిగింది. ఈ క్రమంలో డిజిటల్ విద్యకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుతుందని భావిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగం మెరుగునకు ప్రయత్నాలు జరిగాయి. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో కొత్త జాతీయ విద్యా విధానం ను మరింత ప్రభావవంతంగా చేసేందుకు చర్యలు తీసుకునే అవకాశాలు లేకపోలేదు.

# ఉద్యోగాలే ఉద్యోగాలు.. యువతకు ఏపీ ప్రభుత్వం బంపర్

మొదటి పేజీ తరువాయి



ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

### నామినేటెడ్ పోస్టుల జాతర ఎప్పుడంటే..

### వైసీపీ ఆందోళనలు విడ్డూరం

జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. "మేము మా విడతగా రూ. 800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది" అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### నాయకుల ఎదుగుదలకు కొత్త ప్రతిపాదన

నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

### లోకేష్ సీరియస్...

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితవు పలికారు. "మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ఆరోపణల్లో నిజం లేదు.. కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు

మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు.

### వారి ఫలితమే ప్రాజెక్టు నిర్మాణం..

సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రైబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు.

### ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్..

### సుప్రీం కీలక వ్యాఖ్యలు

ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్ల ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.

# కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో పోల్చిన రేవంత్ రెడ్డి!

మొదటి పేజీ తరువాయి

దళితబంధు, రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. అబద్ధాలు చెప్పడం వల్లే కేసీఆర్ ఓడిపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఫాంహౌస్ లో కూర్చుని సోది చెప్పడం కాదని, కేసీఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే ఏ గ్రామంలో, ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో చెబుతామన్నారు. 14 నెలలుగా ఫాంహౌస్‌లో కూర్చొని గంభీరంగా చూస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను మనపైకి వదిలాడని మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, ఏబీసీడీ వర్గీకరణ చేద్దామన్నారు. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి వాడన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి, జహంగీర్ పీర్ దర్గాకు రూ. 100 కోట్ల చొప్పున ఇస్తామని చెప్పి మాట తప్పాడన్నారు. పాలమూరు ప్రాజెక్టును ఎండబెట్టాడని ఆరోపించారు.

### భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం..

### రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

రూ. 70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు.



### రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మారుస్తాం నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం మిషన్‌ను ప్రారంభించాం. ల కోసం క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ తీసుకొచ్చాం -గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం ప్రపంచస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం చిన్న వ్యాపారసంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివి ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం దేశీయ పౌరవిమాన రంగం అభివృద్ధి చెందుతోంది సైబర్ సెక్యూరిటీలో సమర్థతను పెంచుతున్నాం దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పు పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నాం పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు కేటాయించాం దళితులకు, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ఆదివాసీల ప్రాంతాల్లో 30 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం ప్రజారోగ్యం కోసం 1.75 లక్షల ఆరోగ్య మందిరాలు ఏర్పాటు చేశాం పెరుగుతున్న క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని.. పలు క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ సుంకాలు తొలగించాం రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం రక్షణరంగంలో ఆత్మనిర్భరతకు ప్రాధాన్యం ఇస్తున్నాం అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ. 2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం ఆర్టికల్ 370 తర్వాత జమ్ము కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచింది. మన ముందున్న ఏకైక లక్ష్యం.. వికసిత్ భారత్ నిర్మాణమే.

# సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు చుక్కెదురు..

మొదటి పేజీ తరువాయి



ట్రయల్ కోర్టును రెండు వారాల్లో ఆశ్రయించేందుకు గడువు సైతం వారికి ధర్మాసనం కల్పించింది. ఇక ఈ వ్యవహారంలో రెండు వారాల వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వాన్ని సైతం కోర్టు ఆదేశించింది. అంతేకాదు.. ఉన్నత స్థాయి కోర్టుల వ్యాఖ్యలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకోవాలని కింది కోర్టుకు ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. తాము సైతం కేసు మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది. 2023, ఫిబ్రవరి 19వ తేదీన గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై అప్పటి స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. టీడీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న కారుకు నిప్పంటించి కార్యాలయంలోని సామగ్రిని ధ్వంసం చేశారు. అంతకుముందు రెండు రోజుల క్రితం టీడీపీ అధినేత చంద్రబాబు, పార్టీ జాతీయ కార్యదర్శి లోకేశ్‌పై ఎమ్మెల్యే వంశీ వ్యక్తిగత చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు ఆగ్రహించారు. ఆ క్రమంలో వల్లభనేని వంశీపై వారు విమర్శలు గుప్పించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై స్పందించిన సోనియా.. బీజేపీ మండిపాటు

దీంతో తమ నాయకుడినే విమర్శిస్తారా? అంటూ వల్లభనేని వంశీ అనుచరులు టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకొని దాడికి దిగారు. ఇక కార్యాలయంపై దాడి చేసిన సమయంలో.. టీడీపీ కార్యదర్శి దొంతు చిన్నా నివాసంపరై వారు దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు. కానీ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వంశీ అనుచరులు అక్కడి నుంచి వెనుదిరిగారు. సాయంత్రం పార్టీ కార్యాలయానికి చేరుకొని ఈ దాడికి పాల్పడ్డారు.

దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో దాడికి పాల్పడిన వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అయితే జగన్ ప్రభుత్వ హయాంలో ఈ దాడులకు తెగ బడిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కానీ 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ఈ కేసులో కదలిక ఏర్పడింది. ఆ క్రమంలో ఈ దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమైంది.

'ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది'

దీంతో ముందస్తు బెయిల్ కోసం ఈ కేసులో నిందితులు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాటిని హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు 89 మంది నిందితులుగా చేర్చారు. ఇదే కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏ 71గా ఉన్నారు. మరోవైపు ఈ కేసులో పలువురు ఇప్పటికే అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. దాంతో తమకు ముందస్తు బెయిల్ కోసం మిగిలిన వారు..హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో.. వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడ సైతం వారికి చుక్కెదురు అయింది.

# టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నయ్..! కాంగ్రెస్ రైతు భరోసాపై కేటీఆర్ సెటైర్లు..!

సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు.

### డైలాగులు కొడితే కాదు..

పదేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయన్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డులు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు. పదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలని.. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించుకుంటారన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

### కొత్త జిల్లాలతో ప్రజల దగ్గరకు పాలన..

కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గరైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాలు అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు

## పీవీకేకే ఐటీలో ద్వారా కెరీర్ అవకాశాలపై సెమినార్



అనంతపురం రూరల్, కదిలించే వార్త, విద్య, జనవరి 31 : స్థానిక రుద్రం పేట, పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురం లో నేడు సాంకేతిక విద్యలో ఉన్నత అవకాశాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో సీఎస్ఈ మరియు సీఎస్జీ విభాగం , కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా "మెమరీ మెటీరియల్స్ ఫర్ ఇన్ఫర్మేషన్ స్టోరేజ్ కెరీర్ అపార్చునిటీస్ థ్రూ " అనే అంశం పై నిపుణుల ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ "ఈ సెషన్ ముఖ్యంగా ఆధునిక మెమొరీ మెటీరియల్స్ గురించి అవగాహన పెంచడం, పరీక్షలో ఉత్తమ స్థాయి లో ఉత్తీర్ణత సాధించడం వల్ల విద్యార్థులకు ఉన్న కెరీర్ అవకాశాలుపై మార్గదర్శనం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా డా. రమేష్ కరుపన్నన్, ప్రిన్సిపాల్ రీసర్చ్ సైంటిస్ట్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఐఐఎస్సి బెంగళూరు విచ్చేసారని తెలిపారు.



ప్రొఫెసర్ రమేష్ మట్లాడుతూ " గేట్ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనపరచుటకు మెమొరీ మెటీరియల్స్ ఎలా ఉపయోగపడతాయో, వాటి ఉపయోగాలు, పరిశ్రమల్లో వాటి పాత్ర గురించి విశ్లేషణాత్మకమైన వివరణ అందించారు. ఫేజ్-చేంజ్ మెమొరీ , రెసిస్టివ్ , ఫెరోఎలక్ట్రిక్ వంటి ఆధునిక మెమొరీ సాంకేతికతల పరిచయం, డేటా నిల్వ సాంకేతికతల తులనాత్మక విశ్లేషణ, నానోఎలక్ట్రానిక్స్ సెమీ కండక్టర్ మెమొరీలో పరిశోధనా అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ దృష్టిలో మెమొరీ టెక్నాలజీ భవిష్యత్తు, ప్రిపరేషన్ స్ట్రాటజీస్, సబ్జెక్ట్ ఎంపిక, లాంటి ప్రముఖ సంస్థల్లో ఉన్న ఉన్నత విద్య అవకాశాలు లాంటి అనేక అంశాలను వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అందరికీ కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు తమ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. దిలీప్ వెంకట కుమార్, ధరణి, కన్వీనర్ డా.వీణ, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ వహీదా తదితరులు పాల్గొన్నారు.

# మెదడులో నిమ్మకాయ పరిమాణంలోని కణితి

58 ఏళ్ల మహిళకు తీవ్రమైన సమస్యలు

5 గంటల శస్త్రచికిత్స చేసి తీసిన కిమ్స్ సవీరా వైద్యులు

అనంతపురం జిల్లాలోనే తొలిసారి ఇంత పెద్ద కణితి తొలగింపు

అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 31:** మెదడులో ఏకంగా నిమ్మకాయ పరిమాణంలో.. అంటే దాదాపు 5 సెంటీమీటర్లకు పైగా ఉన్న కణితితో ఇబ్బంది పడుతున్న ఓ మహిళకు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు శస్త్రచికిత్స చేసి ఊరట కల్పించారు. ఆ కణితి కారణంగా ఏడాది కాలం నుంచి ఆ 58 ఏళ్ల మహిళ తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, అడుగులు సరిగా పడకపోవడం లాంటి పలు రకాల సమస్యలతో బాధపడుతున్నారు. ఆమెకు శస్త్రచికిత్స చేసి, కణితి తొలగించిన కిమ్స్ సవీరా ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరోసర్జన్లు డాక్టర్ అనిల్, డాక్టర్ మురళి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులకు చెందిన 58 ఏళ్ల ఆదినారాయణమ్మ మెదడు ముందుభాగంలో అత్యంత సంక్లిష్టమైన ప్రదేశంలో 5 సెంటీమీటర్ల కణితి ఉంది. దానివల్ల ఆమె సుమారు ఏడాది నుంచి తీవ్రంగా బాధపడుతున్నారు. తలనొప్పి ఎక్కువగా రావడంతో పాటు తల తిరగడం, అడుగులు సరిగా పడకపోవడం లాంటి ఇబ్బందులు ఉన్నాయి. ఈ సమస్యలతో ఆమె అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఆమెకు ఎంఆర్ఐ చేసి చూడగా.. టెంటోరియల్ మెనింజినోమా అనే కణితి ఉన్నట్లు తెలిసింది. ఇది కూడా మెదడులో చాలా లోపలభాగంలో, అత్యంత సంక్లిష్టమైన




ప్రాంతంలో ఉంది. టెంటోరియల్ మెనింజినోమాను శస్త్రచికిత్స చేసి తీయడం చాలా కష్టం. ఎందుకంటే అవి చాలా లోతుగాను, మెదడులోని రక్తనాళాలన్నీ ఉండే అత్యంత సంక్లిష్టమైన ప్రదేశంలోను ఉంటాయి. వీటిని తొలగించాలంటే అత్యంత నైపుణ్యంతో పాటు.. అత్యాధునిక పరికరాలు కూడా అవసరం. ప్రత్యేకమైన న్యూరో ఐసీయూ, అత్యాధునిక న్యూరోసర్జరీ పరికరాలు కిమ్స్ సవీరా ఆస్పత్రిలో ఉండడంతో మేం ఆమెకు ఒక అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేశాం. దాదాపు 5 గంటల పాటు కొనసాగిన ఈ శస్త్రచికిత్స తర్వాత కణితిని విజయవంతంగా తొలగించాం. అది విజయవంతం కావడంతో ఆమెకు ఇప్పుడు తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది, మామూలుగా నడవగలుగుతున్నారు, మాట్లాడుతున్నారు. అన్నిరకాల సమస్యలూ తొలగిపోయి, ఆమె ఇప్పుడు సాధారణ జీవితం గడుపుతున్నారు. ఈ సమస్య కారణంగానే ఆమె ఏడాది నుంచి ఇంటి పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. ఇప్పుడు తన పనులన్నీ ఆమె స్వయంగా చేసుకోగలుగుతున్నారు. ఇంత పెద్ద కణితి, అది కూడా ఇంత సంక్లిష్ట ప్రదేశంలో ఉండగా దాన్ని తీయడం అనంతపురం జిల్లాలో ఇదే మొదటిసారి. కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యాధునిక సదుపాయాలతో పాటు న్యూరో ఇంటెన్సివిస్టు, శిక్షణ పొందిన సిబ్బంది ఉండడంతో ఇలాంటి సంక్లిష్టమైన కేసులకు రోజుకు 24 గంటల్లో ఎప్పుడైనా చికిత్సలు చేయడానికి వీలుంటుంది. మెదడు, వెన్నెముకకు సంబంధించిన సమస్యలన్నింటికీ మేం అత్యున్నత స్థాయి చికిత్సలు అందిస్తాం. కిమ్స్ సవీరా ఆస్పత్రిలో 24Х7 అత్యవసర సేవలు అనుభవజ్ఞులైన నిపుణులచే అందుబాటులో ఉన్నాయి." అని డాక్టర్ మురళి, డాక్టర్ అనిల్ తెలిపారు.

## అనంతపురం జిల్లా కలెక్టర్ ని కలిసిన సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులు

- నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన యం.యం.డి ఇమామ్



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 31:** సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. హెన్నూరప్పా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యం.యం.డి.ఇమామ్, జిల్లా ఉపాధ్యక్షులు కోటే గంటి నబి రసూల్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ నందు అనంతపురం జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీ వినోద్ కుమార్,జిల్లా రెవెన్యూ అధికారి మలోలా ని సమాచార హక్కు పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులకు జిల్లా కలెక్టర్ శు భాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టంపై అన్ని వర్గాలకు అవగాహన కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రామాంజినేయులు, వన్నూరప్ప గారి హుస్సేన్ పీరా , జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర, జిల్లా జాయింట్ సెక్రెటరీ మనోజ్ కుమార్, భాను ప్రకాష్, ఈసీ మెంబర్ హాజీ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలు చాలా విలువైనవి.. వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది.

బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 31:** ప్రజల జీవితాలు చాలా విలువైనవని, వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్డిటి స్టేడియం వద్ద గల ల్ వంతెనకు మరమ్మత్తు కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్టీసీ రీజినల్ పరిధిలో 803 డ్రైవర్లు ఉన్నారని, వారిలో గత మాసంలో 296 మందికి నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి 6 నెలలకోసారి రోడ్డు భద్రతకు సంబంధించి కి వృత్తిపరమైన శిక్షకులు కన్సల్టెంట్లు అయిన మహమ్మద్ హనీఫ్ . రావుతో ప్రమాదానికి గురయ్యే డ్రైవర్లు మరియు సుదూర డ్రైవర్లకు శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదని ఆర్ఎం సుమంత్ తెలిపారు. ఇంకనూ శిక్షణ ఇవ్వవలసిన వారికి కూడా శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఆర్టీసీ వాహనం ద్వారా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రీజనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ శాఖ వారిచే నిర్వహిస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమాలు కొత్తగా విభిన్నంగా విద్యార్థులకు, ప్రజలకు అర్థం అయ్యేవిధంగా ఉండేలా చూడాలని, మనం చేసే కార్యక్రమాలను వారిలో స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని, అలాంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అడిషనల్ ఎస్పీకి సూచించారు. జిల్లా వ్యాప్తంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని, మీడియా, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని పోలీసు, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3 తేదీన ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. అనంతపురం నగరంలో 206 సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించిన టెండర్లను పూర్తి చేసి ఫిబ్రవరి 15 నాటికి ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని, లేనిపక్షంలో మీపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, గుంతకల్, కళ్యాణదుర్గం, తాడిపత్రి పట్టణ, మండలాల పరిధిలోని 37 ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, ఈ బ్లాక్ స్పాట్లలో లైటింగ్, హైమాక్స్ లైట్స్, బోర్డ్, ఇనుప గ్రిల్స్, బోర్డ్, సిగ్నల్ లాంటివి, సైన్ బోర్డులను 15 రోజుల లోపల పూర్తిచేయాలని, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి బ్లాక్ స్పాట్లలో గుర్తించి వివిధ కార్యక్రమాలను చేపట్టినందుకు అభినందించారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలకు సంబంధించి నిధుల కొరత ఉంటే తనతో చర్చించి, నివేదికలు తయారుచేసి పంపాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు గుర్తించిన 37 బ్లాక్ స్పాట్లను పూర్తి చేసి తర్వాత జరగబోయే సమావేశంలోఫోటో ద్వారా చూపించాలని, ప్రతిరోజు దీనిని పర్యవేక్షించాలని డిటిసిని ఆదేశించారు. అలాగే మన జీవితం, మన కుటుంబ సభ్యుల జీవితం ఎంత ప్రాధాన్యతో, అదేవిధంగా ప్రజల ప్రాణాలు ముఖ్యమని, యాక్సిడెంట్ అంటేనే అనుకోకుండా జరగడం , అదేవిధంగా ప్రమాదాన్ని దేనివల్ల నివారించొచ్చు అని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం మన బాధ్యతగా చూడాలని అధికారులకు సూచించారు. వివిధ బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, డి.ఎస్.పి శ్రీనివాసరావు, డిటిసి వీర్రాజు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఈఈ, నేషనల్ హైవే అధికారులు,ఆర్ డి టి కోఆర్డినేటర్, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ





పెనుగొండ **(కదిలించే వార్త) జనవరి 31:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద ఫామ్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులు సమీప బంధువు రావు కుమార్తె నిశ్చితార్థంకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి వర్యులు సవితమ్మ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్పీ, ఆదేశాలతో " సివిల్ రైట్స్ డే " నిర్వహణ.

-చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 31:** అనంతపురం జిల్లాలో ఎస్పీ,జగదీష్ ఆదేశాల




మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వ హించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, తదితరభుత్వ విభాగాలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

# ఫిబ్రవరి 5వ తేదీన "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్"

అన్ని విధాల సిద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 31:** ఫిబ్రవరి 5వ తేదీన "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అన్ని విధాల సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, తదితరులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే విఐపిల కోసం నగరంలోని మాసినేని, అలెగ్జాండర్, తదితర హోటల్స్ లలో వసతి ఏర్పాటు, ముఖ్య అతిథులకు అవసరమైన వాహనాల ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం ఇన్విటేషన్స్, ఎంఓయూలు, ప్యానెల్ డిస్కషన్స్, టెక్నికల్ సెషన్ ల కోసం, మెటీరియల్ ప్రింటింగ్, తదితర అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమం నిర్వహించే ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో స్టాల్స్ ఏర్పాటు, ఇందుకోసం విలేజ్ హార్టికల్చర్ అధికారులను నియమించాలన్నారు. అవసరమైన మెమెంటోలను సిద్ధం చేయాలని, ఫంక్షన్ హాల్ లో శానిటేషన్ చేపట్టాలని, పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉండాలని, డెకరేషన్ మంచిగా చేయాలని ఆదేశించారు. ఫంక్షన్ హాల్ లో విఐపిలు, అధికారులు, ఎవరెవరు ఎక్కడెక్కడ కూర్చుంటారు అనేది చూసుకోవాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికోసం ఐడి కార్డులు సిద్ధం చేయాలన్నారు. ఏఏ క్యాటగిరీలలో అవార్డులు ఇస్తున్నామనేది ఫైనలైజ్ చేయాలన్నారు. కార్యక్రమాన్ని బాగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవ నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఢిల్లీ నుంచి ఈవెంట్ ఆర్గనైజర్ సోబిక్ గోస్వామి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎపిడి ఫిరోజ్ ఖాన్, డిటిసి వీర్రాజు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఆయా శాఖల అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాదర్బార్"లో ప్రజా సమస్యలపై వినతి పత్రాల స్వీకరణ.

-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

-రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

-ఉరవకొండ టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి పయ్యావుల కేశవ్.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 31:** ఉరవకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి



పయ్యావుల కేశవ్ వివిధ రకాల ప్రజా సమస్యలపై వినతి పత్రాలను ప్రజల నుంచి స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మంత్రి దృష్టికి పలువురు నాయకులు, ప్రజలు పలు రకాల సమస్యలను తీసుకురాగా, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 31:** రాష్ట్రములో అనేక సంవత్సరాలనుండి వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నత చదువులు చదివి అన్ని విధాల అర్హత కలిగిన వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. కానీ వారి సేవలను ప్రభుత్వం అన్ని రకాల ఉపయోగించు కోవడం జరుగుతుంది. కానీ పని విధానం లో రెగ్యులర్ ఉద్యోగుల తో సమానంగా చేస్తున్నా, వారికీ ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోతే భవిష్యత్తు ఎలా అని ఒక రకమైన మానసిక రుగ్మతకు లోను అవుతున్నారు. ఈ విధానంలో పని చేస్తూ అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయిన సందర్భం కూడా ఉంది. ఇలాంటి తరుణంలో ఆ కుటుంబాలు రోడ్ల మీద పడుతున్నాయ్. ఇది చాలా బాధాకరం ఎందుకంటె అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ ఉద్యోగుల తో పాటు సేవలు అందిస్తూ ఉన్న కూడా వారి కుటుంబాల కు గాని వారికీ గాని ఈ విధానం లో అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి మానవత్వం తో వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని మిమ్మల్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు విన్నపం చేస్తున్నారు. కాంట్రాక్ట్, అవుట్, సోర్సింగ్ ఉద్యోగుల బాధలను అర్థం చేసుకొని,వారిని రెగ్యులర్ ఉద్యోగుల గా ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఇవ్వాలని కోరడం జరిగింది.

## హిందీ ప్రచారసభ హైదరాబాద్ డైరీలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి.



హైదరాబాద్ **(కదిలించే వార్త) జనవరి 31:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ డైరీలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హారముతో అలంకరించి జ్ఞాపికను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తూ హిందీ ప్రచారసభ హైదరాబాద్ నిర్వహించే కోర్సులు, హిందీ భాషాభివృద్ధి కార్యక్రమములను వివరించడం జరిగినది. గత ప్రభుత్వం ఎల్.పి. సెట్





నిర్వహించి హిందీ పండిత శిక్షణ కళాశాలల ప్రవేశాలు ఆపివేసిందని 2021 నుండి ఎల్.పి.సెట్ నిర్వహించలేదని తద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు హిందీ టీచర్ ట్రైనింగ్ కోర్సు చదివే అవకాశమే లేకుండా పోయిందని గతంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడే కళాశాలలకు హిందీ ప్రచారసభ హైదరాబాద్ ద్వారానే ప్రవేశపరీక్ష నిర్వహించి ప్రవేశాలను చేపట్టేవాళ్ళు. అదే విధానంలో హిందీ ప్రచారసభకు పండిత శిక్షణ ప్రవేశాలు నిర్వహించే విధంగా ప్రత్యేక అనుమతి ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి నుండే హిందీ భాషను ప్రవేశ పెట్టాలని, రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్, కె.జి.బి.వి. లలో ఒక్క పి.జి.టి. హిందీ పోస్టు కూడ లేవని, చాలా ఇంటర్ మీడియట్ కళాశాలలో జె.ఎల్. హిందీ పోస్టులు లేవని దీనివలన రాష్ట్రంలోని విద్యార్థులు ఇంటర్ మీడియట్ను హిందీ చదివే అవకాశమే లేకుండా పోవుచున్నదని, చాలా దేశాలలో మన దేశ అధికార భాష హిందీని పాఠశాలలో ఒక పాఠ్యాంశంగా చేర్చారు. హిందీ భాషను నేర్చుకోవడం వలన దేశ విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశములు కలుగుతాయని, రాష్ట్రంలోని పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు ఇంగ్లీషు లేదా తెలుగు మీడియంలో చదువుచున్నారు కాబట్టి వారికి ఎలాగు ఈ రెండు భాషలు వస్తాయి. కాబట్టి ప్రాథమిక స్థాయి నుండి హిందీని ఒక పాఠ్యాంశంగా తప్పనిసరి చేస్తే బాల్యం నుండే హిందీ భాష మీద పట్టు వస్తుందని, చాలా డిగ్రీ కాలేజీలలో, యూనివర్శిటీలలో హిందీ డిపార్ట్మెంట్ లేనందున డిగ్రీ కాలేజీలలో, యూనివర్శిటీలలో హిందీ భాష చదివే అవకాశమే లేకుండా పోతుందని కావున రాష్ట్రంలో రాబోయే డిఎస్సీలో కావలసినన్ని హిందీ టీచర్ పోస్టులను, పి.జి.టి. హిందీ పోస్టులను, జె.ఎల్. హిందీ, డి.ఎల్. హిందీ పోస్టులను భర్తీ చేసి ప్రాథమిక స్థాయి నుండి పి.జి. వరకు రాష్ట్రంలో హిందీ భాషను విద్యార్థులు చదివే అవకాశం కల్పించాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి




నారాచంద్రబాబు నాయుడు స్పందిస్తూ రాష్ట్రంలో హిందీ ప్రచరాసభ హైదరాబాదనకు సహాయ సహకారాలతో పాటు హిందీ బోధన పోస్టులు, హిందీ భాషాభివృద్ధినకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమము హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, కోశాధికారి గిరిధర్ రావు, తెలంగాణ హిందీ ప్రచారసభ హైదరాబాద్ సెక్రటరీ ఏ.కె. రాజు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవానికి హాజరుకండి

**అనంత ప్రజలకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు**

**మాసూమా బీబీ ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరణ**

**ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. ప్రజల్లో క్రమశిక్షణ పెంచుతాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 31:** అనంతపురం నగరంలో ఫిబ్రవరి 3, 4 తేదీల్లో జరగనున్న ఉరుసు మహోత్సవానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో జిల్లా వెంకటశివుడు యాదవ్, జామియా మస్జిద్ ప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులతో కలిసి సయ్యదా మాసూమా బీబీ సాహెబా మరియు సయ్యదా సారాన్ బీబీ సాహెబా ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఫిబ్రవరి మూడవ తేదీ గంధం మహోత్సవం ఉంటుందని.. నాలుగవ తేదీ రాత్రి 9:30 గంటలకు ఉరుసు మహోత్సవం ఉంటుందని జామియా మస్జిద్ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని పాతవూరు మహల్దార్ వీధిలో ఈ గంధము, ఉరుసు ఉత్సవాలు భారీ స్థాయిలో జరుగుతాయని వారు వెల్లడించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా ఈ ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో జరిగే ఈ ఉరుసు మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దైవచింతన పెంచడంతోపాటు క్రమశిక్షణ నేర్పుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు జె.ఎం.భాష, టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, దర్గా కమిటీ సభ్యులు ఇక్బాల్, ఇన్నూస్, శౌకత్, ఖాజా, కరిముల్లా, మాబు, ఖాలేశా, జిలాన్, మదార్, రియాజ్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుకున్న జె.ఎం.బాషా

**ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీలో చేరిక**

**ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసే మళ్లీ పార్టీలోకి వచ్చాను... జె.ఎం.బాషా**

**టిడిపితోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యం...ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం**(కదిలించే వార్త) జనవరి 31:** గత ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన అప్పటి టిడిపి మైనార్టీ నాయకుడు జె.ఎం.బాషా తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. అనంతపురం జిల్లా టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఆయన పార్టీలో చేరారు. వారు జె.ఎం.బాషాకు కండువా వేసి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా జె.ఎం.బాషా మాట్లాడుతూ గతంలో కొన్ని ఒత్తిళ్లు కారణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లానని అయితే ఆ తర్వాత సొంత కుటుంబాన్ని వదిలిపోయినట్టుగా భావించానన్నారు. ప్రస్తుతం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి కార్యక్రమాలు చూసి మళ్లీ పార్టీలోకి రావాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీల కోసం ఎంతో చేసిందని.. ఇప్పుడు కూడా మైనార్టీల పక్షపాతిగా తెలుగుదేశం పార్టీ ఉందని ఆయన అన్నారు. మరో వైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కొంతమంది గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్నవారు.. వైసిపి బెదిరింపులతో ఆ పార్టీలోకి వెళ్లారని అలాంటివారు ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ముఖ్యంగా మైనార్టీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తగిన ప్రాధాన్యమిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల్లో ఉన్న చాలా మంది టిడిపి వైపు చూస్తున్నారన్నారు. కొంతమంది గతంలో వైసిపిలోకి వెళ్లిన వారి తిరిగి టిడిపిలో చేరుతున్నారని అన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు భారీగా క్యూ కట్టిన జనం.. ఎందుకంటే..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ చార్జీల్లో సవరణలు రేపటి(శనివారం) నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. మార్కెట్ విలువలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను సవరిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రిజిస్ట్రేషన్ల చార్జీలు పెరుగుతాయనే కారణంతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద ప్రజలు నిన్న, ఇవాళ భారీగా క్యూ కట్టారు. గురువారం ఒక్కరోజే రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.107.78 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో రూ.13.82 కోట్లు వచ్చింది. విశాఖపట్నంలో రూ.13.61, గుంటూరులో రూ.13.08 కోట్ల రిజిస్ట్రేషన్ల ఆదాయం వచ్చింది. నిన్న(గురువారం) ఒక్కరోజే ఏపీ వ్యాప్తంగా 14 వేల 250 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఒక్క గుంటూరు జిల్లాలోనే 1184 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. రెండో స్థానంలో ఎన్టీఆర్, మూడో స్థానంలో పల్నాడు జిల్లాలు ఉన్నాయి. ఇవాళ కూడా భారీ రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం వస్తుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు అంచనా వేస్తున్నాయి.

### ఉపందుకున్న రియల్ భూమ్

కాగా..ఏపీలో రిజిస్ట్రేషన్ చార్జీలు రేపటి నుంచి పెరుగనున్నాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. పట్టణ, పల్లె ప్రాంతాల్లో పెరిగిన ధరలు అమల్లోకి వస్తాయని సర్కార్ స్పష్టం చేసింది. భూమి ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లను సవరించాలనే నిర్ణయంలో భాగంగా చాలా చోట్ల 10 నుంచి 20 శాతం మేర, మరికొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 శాతం మేర పెంచేలా ప్రభుత్వం సవరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ భూమ్ కాస్త ఉపందుకుంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్ విలువ పెంచుతూ సర్కారు నిర్ణయం తీసుకోందిం. దీంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనేది మరికొద్దిరోజుల్లోనే తేలనుంది.

### భారీ ఎత్తున లావాదేవీలు

రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగబోతున్నాయని నెల రోజులుగా ప్రచారం జరిగింది. అందుకు అనుగుణంగానే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. కొనుగోలుదారుల లావాదేవీలు భారీ ఎత్తున సాగాయి. రిజిస్ట్రేషన్ ధరలు పెరగక ముందే గత నెల రోజుల్లో ప్రజలు భారీగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వాస్తవానికి నెల రోజుల క్రితమే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ విషయంపై కసరత్తు చేయాలని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ అధికారులను కూటమి ప్రభుత్వం ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

### వైసీపీ నేతలు కబ్జాలు

రిజిస్ట్రేషన్ల రేట్లు పెరగడంతో ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి విముఖత వ్యక్తం చేశారు. దీంతో రిజిస్ట్రేషన్లు తగ్గుముఖం పట్టాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువ క్రమంగా పెరిగింది. ఐదేళ్ల క్రితం లేఅవుట్‌లు వేశారే తప్ప క్రయ విక్రయాలు వేగంగా జరగలేదు. ఇదిలా ఉంటే విలువైన స్థలాలను కూడా వైసీపీ నేతలు కబ్జాలకు ఆక్రమించుకున్నారు. అయితే భూముల కొనుగోళ్లకు, రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపలేదు. ఒక్క ఏలూరు నగరంలోనే 130కు పైగా లావాదేవీలు మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి.

### తగ్గిన ఆదాయం

కేవలం అడ్వాన్సులు చెల్లించి గతంలో ఉన్న అగ్రిమెంట్లకు పలుమార్లు మార్చుకుంటూ వచ్చారు. అప్పట్లో లేఅవుట్ వేయాలంటే కింది నుంచి పైస్థాయి వరకు వైసీపీ నేతలకు కప్పం చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. దీనికితోడు లేఅవుట్‌లలో కొన్ని ప్లాట్లను ఆయా నేతలకు బహుమానంగా ఇచ్చేవారు. దీంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఆదాయం తగ్గింది. ప్రత్యేకించి వ్యవసాయ భూములు తప్ప హౌసింగ్ లేఅవుట్‌లలో లావాదేవీలన్నీ ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి.

## కలెక్టరేట్ లో ఘనంగా పదవీ విరమణ

# ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ

: పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..



అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 31:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమం అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, వారంతా వారి అలవాట్లు, కుటుంబ సభ్యుల పట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

### పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం..

### శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేత

ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన జిల్లా ట్రెజరీ వారి కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జె. సరళ విజయ కుమారి, యల్లనూరు మండలం తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఏ.వాసుదేవరావు, అనంతపురం ఎమ్మెస్ఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయం డిఈఈ జేవిఎన్ మూర్తి, టీబీపీహెచ్ఎల్సి ఎస్ఈ వారి కార్యాలయం జేటిఓ ఎస్.ఆదిశేషయ్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజు నీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారందరితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్షర పేరుతో నారాయణ పెత్తనం..!



గార్లదిన్నె **(కదిలించే వార్త) జనవరి 31:** అక్షర పేరుతో నారాయణ పెత్తనం.. ఊరు ఒకరిది వేరొకరిది అన్న తరహాలో గార్లదిన్నె మండల కేంద్రంలోని గతంలో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ప్రారంభమైన పాఠశాల ఇప్పుడు నారాయణ విద్యాసంస్థల చేతిలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. అయినా కూడా ఆ విద్యా సంస్థకు సంబంధించి ఎటువంటి ఊరు పేరు లేకుండా పాఠశాలను నడుపుతున్నారని సమాచారం. పాఠశాల బిల్డింగ్ కి గాని పాఠశాల ఆవరణలో గాని ఎటువంటి పాఠశాల పేరుకు సంబంధించిన బోర్డులు లేకపోవడమే ఇందుకు నిదర్శనం. ఇలా పేరు లేకుండా పాఠశాలను నడుపుతుండటంపై ప్రజాక్షేత్రంలో అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో నుంచి ఇప్పటివరకు నారాయణ విద్యాసంస్థల యాజమాన్య వేధింపులకు పలువురు విద్యార్థులు బలి అయిన విషయం విధితమే. అదే తరహాలోనే ఇటీవల అనంతపురం నగరం శివారులలో ఉన్నటువంటి నారాయణ విద్యాసంస్థలకు చెందిన ఓ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు చూస్తుండగానే విద్యాసంస్థల ఫీజుల వేధింపులకు బలి అయ్యి జిల్లావ్యాప్తంగా చేదు అనుభవం మిగిల్చిన విషయం కూడా అందరికీ తెలిసినదే. ఇలాంటి తరహా ఘటనల వల్ల సమస్త నష్టపోయే అవకాశం ఉందన్న ఆలోచనతో



యాజమాన్యం ఇలాంటి పని చేస్తుందా అన్న అనుమానం మండల ప్రజల్లో లేకపోలేదు. పాఠశాలకు పేరే లేకపోతే విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు సంబంధిత అనుమతులు పాఠశాలలో ఉండవలసిన వసతుల విషయం దేవుడికే ఎరుక, ఇలాంటి పరిస్థితులలో విద్యాసంస్థ నడుస్తున్నప్పటికీ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు గానీ జిల్లాస్థాయి విద్యా అధికారులు గానీ ఈ పాఠశాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారా లేదా అని అనుమానాలతో పాటు, అధికారులు పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా అని అనుమానాలు తీవ్ర స్థాయిలో మండల ప్రజలలో వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెరిగిన ఫీజుల భారంతో చాలాచోట్ల పలు విద్యాసంస్థలలో పిల్లలను చదివించలేని తల్లిదండ్రులు ఇళ్లకు పరిమితం చేస్తున్న తరుణంలో గుట్టుచప్పుడు కాకుండా పాఠశాలను నడిపిస్తున్న యాజమాన్యంలో గుట్టు ఏమై ఉంటుందో అగమ్యగోచరమైన పరిస్థితులను తలపిస్తున్నాయని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. 2025 ఊరు ఒకరిది వేరొకరిది అన్న తరహాలో గార్లదిన్నె మండల కేంద్రంలోని గతంలో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ప్రారంభమైన పాఠశాల ఇప్పుడు నారాయణ విద్యాసంస్థల చేతిలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. అయినా కూడా ఆ విద్యా సంస్థకు సంబంధించి ఎటువంటి ఊరు పేరు లేకుండా పాఠశాలను నడుపుతున్నారని సమాచారం. పాఠశాల బిల్డింగ్ కి గాని పాఠశాల ఆవరణలో గాని ఎటువంటి పాఠశాల పేరుకు సంబంధించిన బోర్డులు లేకపోవడమే ఇందుకు నిదర్శనం. ఇలా పేరు లేకుండా

పాఠశాలను నడుపుతుండటంపై ప్రజాక్షేత్రంలో అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో నుంచి ఇప్పటివరకు నారాయణ విద్యాసంస్థల యాజమాన్య వేధింపులకు పలువురు విద్యార్థులు బలి అయిన విషయం విధితమే. అదే తరహాలోనే ఇటీవల అనంతపురం నగరం శివారులలో ఉన్నటువంటి నారాయణ విద్యాసంస్థలకు చెందిన ఓ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు చూస్తుండగానే విద్యాసంస్థల ఫీజుల వేధింపులకు బలి అయ్యి జిల్లావ్యాప్తంగా చేదు అనుభవం మిగిల్చిన విషయం కూడా అందరికీ తెలిసినదే. ఇలాంటి తరహా ఘటనల వల్ల సమస్త నష్టపోయే అవకాశం ఉందన్న ఆలోచనతో యాజమాన్యం ఇలాంటి పని చేస్తుందా అన్న అనుమానం మండల ప్రజల్లో లేకపోలేదు. పాఠశాలకు పేరే లేకపోతే విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు సంబంధిత అనుమతులు పాఠశాలలో ఉండవలసిన వసతుల విషయం దేవుడికే ఎరుక, ఇలాంటి పరిస్థితులలో విద్యాసంస్థ నడుస్తున్నప్పటికీ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు గానీ జిల్లాస్థాయి విద్యా అధికారులు గానీ ఈ పాఠశాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారా లేదా అని అనుమానాలతో పాటు, అధికారులు పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా అని అనుమానాలు తీవ్ర స్థాయిలో మండల ప్రజలలో వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెరిగిన ఫీజుల భారంతో చాలాచోట్ల పలు విద్యాసంస్థలలో పిల్లలను చదివించలేని తల్లిదండ్రులు ఇళ్లకు పరిమితం చేస్తున్న తరుణంలో గుట్టుచప్పుడు కాకుండా పాఠశాలను నడిపిస్తున్న యాజమాన్యంలో గుట్టు ఏమై ఉంటుందో అగమ్యగోచరమైన పరిస్థితులను తలపిస్తున్నాయని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఈ ఏడాది 'మహానాడు' ఎక్కడంటే..?



అమరావతి, జనవరి 31: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం.. ఈ ఏడాది కడపలో నిర్వహించాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మహానాడు కార్యక్రమం అనంతరం కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఆ క్రమంలో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్లు పునరుద్ధరించేందుకు చట్టపరమైన అంశాలు పరిశీలించాలని ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే జిల్లాల పునర్విభజనపై సైతం కీలక చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనకు సంబంధించిన పొరపాట్లను సరిదిద్దాలని పలువురు నేతలు సీఎం చంద్రబాబుకు సూచించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

### రాష్ట్రపతి ప్రసంగంపై స్పందించిన సోనియా.. బీజేపీ మండిపాటు

వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి రూ. ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా.. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు.

### దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

2014-19 మధ్య రాష్ట్రంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. అన్నదాత సుఖీభవ కేంద్రం రూ. 6 వేలు ఇచ్చినా మిగిలిన రూ.14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో రూ. 20 వేలు చెల్లిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### దమ్ముంటే అక్కడికి రా.. నువ్వో నేనో చూసుకుందాం..

రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు నిధులు పీపీపీ మోడల్‌లో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కాంట్రాక్టర్లు 50 శాతం పెట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేద్దామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకునే 50 శాతం నిధుల్లో సగమైనా కేంద్రాన్ని అడుగుదామని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

### 'ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది'

ప్రతి రెండేళ్లకు ఒకసారి మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తోంది. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జన్మదినమైన మే 28 వ తేదీన ప్రారంభమై రెండు రోజుల పాటు నిర్వహిస్తారు. 2023లో రాజమండ్రి వేదికగా ఈ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025లో మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించనున్నారు.

### సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు చుక్కెదురు.. అసలు విషయం ఏమిటంటే..?

2024 మే, జూన్ మాసాల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతోపాటు లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా కలిసి పోటీ చేశాయి. దీంతో 164 స్థానాలను కూటమి కైవసం చేసుకొంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం జరుగుతోన్న తొలి మహానాడు కడప వేదికగా జరుగుతోంది.

## సంపాదకీయం

# ధాత్రికి దాపురించిన పాడుకాలం!

డొనాల్డ్ ట్రంప్ తాను ఆశించింది చేశారు, మనం ఊహించిందే పూర్తి చేశారు. లక్షలాది మైళ్ల దూరం నుంచి, ఆ నడి రాత్రి ట్రంప్ విజయ గర్వంతో ఆర్భాటంగా తన దేశాన్ని పారిస్ ఒడంబడిక నుంచి వైదొలిగింపచేసేందుకు ఉద్దేశించిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుపై సంతకం చేయడాన్ని, వీక్షించాను. 'ఈ నిర్ణయంతో, లక్షల కోట్ల డాలర్లను ఆదా చేసుకోనున్నా' మని హర్షధ్వానాలు చేస్తున్న తన అభిమానుల నుద్దేశించి అమెరికా కొత్త అధ్యక్షుడు అన్నారు. హరిత ఉద్యమాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ట్రంప్ గతంలో కంటే ఇప్పుడు మరింత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వాతావరణ మార్పుతో సంభవిస్తున్న విధ్వంసం ఎల్లెడలా ప్రతి ఒక్కరి అనుభవంలోకి వస్తోన్న రోజులివి. ట్రంప్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఆనవాయితీ ప్రకారం కాంగ్రెస్ భవనం వెలుపల లక్షలాది ప్రజల సమక్షంలో కాకుండా లోపల జరిగింది. చలిగాడ్పులు ప్రచండంగా ఉండడమే అందుకు కారణం. ఉత్తర ధ్రువ ప్రాంతాలలో సుడిగాలులు మరింత చంచలమై అమెరికా పశ్చిమ తీర ప్రాంతాలను బలంగా తాకాయి. ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవం సమయంలోనే లాస్‌ఏంజెలెస్‌లో సంపన్నుల, సెలెబ్రిటీల విశాల హర్మ్యాలు దావానలంలో మాడి మసి అయిపోతున్నాయి. ప్రతి ప్రాంతమూ, సామాన్యులూ సంపన్నులూ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రకృతి విపత్తులకు గురవుతుండగా వాతావరణ మార్పు అనేది ఒక మిథ్య అని వాదించడంలో విజ్ఞత ఏమైనా ఉన్నదా? రాం, వాతావరణ మార్పు ఒక అభూతకల్పన అని ట్రంప్ మహాశయుడు ఘోషిస్తున్నాడు. ఆయనకు ఓటు వేసినవారిలో అత్యధికులు సైతం ఆయన వాదనతో ఏకీభవించేవారే. వాతావరణ మార్పు అనే పదం ట్రంప్ రాజకీయ పరిభాషలో లేనే లేదు. అది రాజకీయంగా సరైన భావన కాదు అనేది ఆయన సునిశ్చిత విశ్వాసం. ట్రంప్ వైఖరికి మరో బలమైన కారణమున్నది. శిలాజ ఇంధనాల వాడకం పెరగాలని, విదేశాలకు తరలి పోయిన తయారీ రంగ పరిశ్రమలను మళ్లీ స్వదేశానికి తీసుకురావాలనేది ఆయన లక్ష్యం. 'డ్రిల్, బేబీ, డ్రిల్'కు వ్యతిరేకత అనేది లేకుండా పోవాలంటే వాతావరణ మార్పు అంశాన్ని పూర్తిగా తిరస్కరించి తీరాలని ట్రంప్ విశ్వసిస్తున్నారు. స్వచ్ఛ ఇంధనానికి పరివర్తన ప్రణాళికలను నిరోధించేందుకు అమెరికాలో లభ్యమయ్యే సహజ వాయువును సమస్త దేశాలకు సరఫరా చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. అధిక సుంకాల భారం పడకుండా ఉండాలంటే తమ సహజవాయువును యూరోపియన్ దేశాలు కొనుగోలు చేయవలసిందేనని ట్రంప్ నిర్దేశిస్తున్నారు. అలాగే ఇంటర్నల్ కంబస్టియన్ ఇంజిన్ (అంతర్దహన యంత్రం) వాహనాలను మళ్లీ రంగంలోకి తీసుకురావాలని ట్రంప్ ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ఆ వాహనాల సాంకేతికతలు, తయారీలో అమెరికా అగ్రగామిగా ఉండడమే ట్రంప్‌ను అందుకు పురిగొల్పుతోంది విద్యుత్ వాహనాల రంగంలో చైనా అగ్రగామిగా ఉందన్న వాస్తవాన్ని ట్రంప్ విస్మరించలేరు. మొత్తం మీద అంతర్జాతీయ వాణిజ్యం, ప్రపంచ రాజకీయాలు అమెరికా ఆధిపత్యం, పెత్తనంలో ఉండాలనేది ఆయన అభిమతం. ప్రపంచ దేశాలు, వాటి వాణిజ్యంపై అమెరికా ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు ఆయన ఆరంభించిన చరిత్రాత్మక పోరాటంలో వాతావరణ మార్పును నిరోధించడమనేది ఒక అప్రధాన విషయమే. ట్రంప్ ప్రతికూల వైఖరితో వాతావరణ మార్పుపై పోరుకు చాలా హాని వాటిల్లుతుంది. అసలు భూ ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణమైన హరిత గృహ వాయు (జిహెచ్‌జి) ఉద్గారాలకు ఇతోధికంగా దోహదం చేసింది, చేస్తోంది అమెరికాయే కాదూ? ఈ వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. వర్తమానంలోనే కాదు, చారిత్రకంగా కూడా భూతాపం పెరుగుదలలో ప్రధాన బాధ్యత అమెరికాదే. ఇప్పుడు జిహెచ్‌జి కాలుష్యం వెనుక ప్రథమ స్థానంలో చైనా ఉండగా ద్వితీయ స్థానంలో అమెరికా ఉన్నది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో 2030 సంవత్సరానికల్లా కాలుష్యకారక వాయు ఉద్గారాలను 50%-% 52 శాతం తగ్గించేందుకు, 2035 నాటికి 61%-%66 శాతానికి తగ్గించేందుకు అమెరికా ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఇప్పుడు ట్రంప్ అసలు ఆ అంశాలను పరిగణనలోకే తీసుకోవడం లేదు. బైడెన్ హయాంలో వాతావరణ మార్పుపై పోరులో అమెరికా సరైన మార్గంలో ఉందని నేను చెప్పబోవడం లేదు. నిజానికి గత కొద్ది సంవత్సరాలుగా అమెరికా తన కాలుష్యకారక వాయు ఉద్గారాలను చాలా తక్కువగా మాత్రమే తగ్గించింది. అయితే మరింత ఎక్కువగా తగ్గించేందుకు హామీ ఇవ్వడమే కాకుండా అందుకు నిబద్ధతతో వ్యవహరిస్తుంది కూడా. హరిత ఒప్పందాల అమలు సాధ్యమయ్యేందుకు ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం (ఐఆర్ఎ) విశేషంగా తోడ్పడింది. పునరుద్ధరణీయ ఇంధనం, విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంపొందించేందుకు బైడెన్ ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టింది. ట్రంప్ రెండోరాకడతో ఇదంతా మారిపోయింది. వచ్చిన రెండు రోజులలోనే అమెరికా వ్యాప్తంగా ఇంధన అత్యవసర పరిస్థితిని విధించారు. ట్రంప్ విధానాల ఫలితంగా కాలుష్యకారక వాయు ఉద్గారాలు మరింతగా తప్పక పెరుగుతాయి. అమెరికా ఉద్గారాలు 2005లో గరిష్ఠ స్థాయిలో రికార్డయ్యాయి. వస్తూత్పత్తి పరిశ్రమలను మళ్లీ స్వదేశానికి తీసుకువచ్చి ఉద్యోగాల కల్పనను పెంపొందిస్తానని ట్రంప్ పదే పదే చెబుతున్నారు. అదే జరిగినప్పుడు జిహెచ్‌జి ఉద్గారాలూ పెరుగుతాయి. సరే, కృత్రిమ మేధ అభివృద్ధి, పర్యవసానాలనూ విస్మరించలేము. డేటా సెంటర్లకు విద్యుత్ ఇతోధికంగా అవసరమవుతుందని అంచనా. ఈ విద్యుత్‌ను శిలాజ ఇంధనాల నుంచే ఉత్పత్తి చేయాలనది ట్రంప్ నిర్దేశం. ట్రంప్ పునరాగమనం శుభకర పరిణామమేమీ కాదు. ఇప్పటికే కాలుష్యకారక వాయు ఉద్గారాల తగ్గింపునకు సంకోచిస్తున్న

# 'ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది'



న్యూఢిల్లీ, జనవరి 31: రాష్ట్రపతి ప్రసంగం అత్యంత నిరాశాజనకంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఆమె ప్రసంగం కొత్త సీసాలో పాత వైన్ పోసినట్లుగా ఉందని తెలిపారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న కార్యక్రమాలు అందులో పొందుపరిచినట్లుగా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగంపై శుక్రవారం న్యూఢిల్లీలో ఎంపీ మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. దేశం యధార్థ స్థితిలో కొనసాగి పరిస్థితి కనిపిస్తుందని చెప్పారు. దేశంలో ప్రజలు రెండు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటి నిత్యావసర వస్తువుల ధరలు అయితే మరొకటి నిరుద్యోగమని ఆయన స్పష్టం చేశారు. నిరుద్యోగులంతా బ్యాంకుల్లో రుణం తీసుకోని.. మీ ఉద్యోగాలు మీరే చేసుకోండని చెప్పే విధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగం ఉందన్నారు. దేశంలో నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే దేశంలో నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఉప్పు, పప్పుల ధరలు తగ్గిస్తామని.. ఆ దిశగా చర్యలు చేపడతామని కానీ తన ప్రసంగంలో రాష్ట్రపతి ఎక్కడా చెప్పలేదని చెప్పారు. అదే విధంగా రైతులను అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామని కూడా ఎక్కడ స్పష్టం చేయలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటకు కనీస మద్దతు ధరకు చట్టం కల్పిస్తామని చెప్పారని... కనీసం అది కూడా నేరవేర్చలేదని ఈ ప్రసంగం అంటూ మండిపడ్డారు.

### దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

కానీ వక్ఫ్ బోర్డుతోపాటు వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు మాత్రం యుద్ధ ప్రాతిపదికన తీసుకొచ్చారన్నారు. జేపీసీలో అధికార పార్టీ సభ్యులు అధికంగా ఉన్నారని.. దీంతో ఈ బిల్లులను ప్రస్తుతం ఆమోదం చేయనున్నారని తెలిపారు. దీనిని పాస్ చేయాలని చూస్తున్నారంటూ బీజేపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క అంశం రాష్ట్రపతి ప్రసంగంలో లేదని కుండ బద్దలు కొట్టారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి.. మళ్లీ వెనక్కి తీసుకున్నారంటూ మోదీ ప్రభుత్వంపై ఎంపీ మల్లు రవి నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ బీజేపీపై ఆయన నిప్పులు చెరిగారు. రాష్ట్రపతి ప్రసంగంపై స్పందించిన సోనియా.. బీజేపీ మండిపాటుపార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. అయితే శుక్రవారం అంటే.. జనవరి 31వ తేదీన ఈ సమావేశాలు ప్రారంభమైనాయి. ఇవి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మాత్రం.. మార్చి10వ తేదీ నుంచి ఏప్రిల్ 04వ తేదీ వరకు జరుగుతాయి. ఆ క్రమంలో ఈ రోజు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావడంతో.. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఆమె ప్రసంగంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలు తమదైన శైలిలో స్పందించారు. ఈ వ్యవహారంపై బీజేపీ మండిపడింది. అంతేకాదు.. ఆమెకు క్షమాపణలు చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేసింది. మరోవైపు సోనియా, రాహుల్ వ్యాఖ్యలపై రాష్ట్రపతి భవన్ సైతం స్పందించింది. సోనియా వ్యాఖ్యలను రాష్ట్రపతి కార్యాలయం తప్పు పట్టింది. ఆమె ఆ విధంగా స్పందించకుండా

# కేసీఆర్ నోట మహేష్ బాబు డైలాగ్.. రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్



సిద్దిపేట: తెలంగాణలో ఏ ఒక్క పథకం సరిగ్గా అమలు కావడం లేదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోపించారు. ఆరుగ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శుక్రవారం) జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. కోహీర్, జహీరాబాద్, ఝరసంఘం, మొగుడాంపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొడితే మామూలుగా ఉండదు..

"నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా. కొడితే మామూలుగా కాదు గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు ఫిబ్రవరి చివరిలో భారీ బహిరంగసభ నిర్వహిస్తాం. రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే పడుకున్నాయి. సంగమేశ్వరం, బసవేశ్వరం, కాళేశ్వరం ఎండబెడుతున్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం. రాబోయే రోజుల్లో విజయం మనదే. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కండి. తెలంగాణలో భూముల ధరలు అమాంతం పడిపోతున్నాయి. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్ట్ టెండర్లను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపింది. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులపై.. భారీ దండయాత్ర చేయాలి. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు నీళ్లు రావాలి. ఆలోచన లేకుండా ఎవడో ఏదో చెప్తే.. నమ్మి ఓటేస్తే తెలంగాణకు మంచి గుణపాఠం లభించింది. కైలాస ఆటలో పైకి వెళ్లాక పెద్ద పాము మింగినట్టు రాష్ట్ర పరిస్థితి అయింది. కరోనాలో కూడా రైతుబంధు ఇచ్చి.. రైతుల కోసం మంచి పథకాలను నేను అమలు చేస్తే అంతా గంగలో కలిసిపోయింది. గురుకుల హాస్టళ్లలో తిండి బాగా లేక.. పిల్లలు అనారోగ్యం బారినపడుతున్నారు. బీఆర్ఎస్ రాజకీయాల కోసం పుట్టింది కాదు. ఇక లాభంలేదు.. ప్రత్యక్ష పోరాటాలే. కాంగ్రెస్ పాలనలో రైతుబంధుకు రాంరాం. దళితబంధుకు జైభీమ్ చెప్పేశారు. తులం బంగారం పథకం గోవిందా. కాంగ్రెస్ పాలనపై అంతటా అసంతృప్తి. అన్నివర్గాలను ముంచిన పార్టీ కాంగ్రెస్. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్లైంది. గురుకులాల్లో చదువు అగమ్యగోచరం. మళ్లీ కరెంట్ కోతలు.. నీళ్ల వెతలు. పాలనా వైఫల్యాన్ని నిలదీస్తే కేసులా. కాంగ్రెస్ పాలనపై దండయాత్ర చేద్దాం. తెలంగాణలో ఏ ఒక్క పథకం సరిగ్గా అమలుకావడం లేదు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంది. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్ట్ టెండర్లను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపింది. టెండర్లు అడ్డుకోవడం వెనుక మతలబు ఏంటి. ప్రజలు ప్రశ్నిస్తే పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారు" అని రేవంత్

# ట్రంప్, మోదీ 'మంచి' స్నేహితులు కాగలరా?









'అబ్‌కీ బార్ ట్రంప్ సర్కార్' అని సెప్టెంబర్ 2019లో టెక్సాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘోషించారు. నాటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2020లో జరగనున్న అధ్యక్ష పదవీ ఎన్నికలలో కచ్చితంగా విజయం సాధిస్తారనే తన విశ్వాసాన్ని మోదీ అలా సుదృఢంగా వ్యక్తం చేశారు. కొద్ది నెలల అనంతరం ఫిబ్రవరి 2020లో అహ్మదాబాద్‌లో 'నమస్తే ట్రంప్' అనే ఒక బృహత్తర బహిరంగ కార్యక్రమంలో కూడా మోదీ అదే విశ్వాసాన్ని మళ్లీ వ్యక్తం చేశారు. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' అనేది ఒక తప్పుడు అభిప్రాయం. ఔచిత్య రహితంగా అత్యుత్సాహంతో బహిరంగపరిచిన ఒక పొరపాటు నిర్ణయం. కనుకనే 2020 నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితం మోదీని దిగ్భ్రాంతి పరిచింది. డొనాల్డ్ ట్రంప్ ఆ ఎన్నికలలో అనూహ్యంగా ఓడిపోయారు. గత నాలుగేళ్లుగా వాషింగ్టన్‌లో 'అబ్ కీ బార్ బైడెన్ సర్కార్' అనే భావన బలంగా ఉన్నది. నవంబర్ 2024 అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ అనూహ్యంగా భారీ మెజారిటీతో గెలిచారు. మరి 2019%-%20లో ట్రంప్, మోదీ మధ్య వర్ధిల్లిన స్నేహ సంబంధాలు పునరుజ్జీవమవుతాయా అన్నది ఇప్పుడు మన ముందున్న ప్రశ్న. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఇటీవల టెలిఫోన్‌లో జరిపిన ఉభయ కుశలోపరిలో ట్రంప్‌ను తన 'ప్రియమైన స్నేహితుడు'గా మోదీ అభివర్ణించారు. శక్తిమంతులైన ఈ నాయకులు ఇరువురూ జనాలను ఆకట్టుకోవడంలో సాటిలేని ఘనాపాటీలు అనడంలో సందేహం లేదు. వారి వ్యవహారశైలులు అప్పుడప్పుడు ఆశ్చర్యకరంగా ఒకే తీరులో ఉండడం పరిపాటి. జనాకర్షక నినాదాల ప్రాధాన్యం, ఉపయుక్తతను ఇరువురూ బాగా అర్థం చేసుకున్నవారే. అటువంటి నినాదాలతో బాగా లబ్ధి పొందినవారు కూడా. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అనేది ట్రంప్ నినాదం కాగా 2047 నాటికి వికసిత్ భారత్‌కు దారితీసే 'అమృత్ కాల్'ను సృష్టిస్తానని నరేంద్ర మోదీ వాగ్దానం చేశారు. కాలం చెల్లిన ఉదారవాద రాజకీయాలపై మితవాద జాతీయవాదం విజయానికి ప్రతినిధులుగా మోదీ, ట్రంప్‌లను వారి అభిమాన గణాలు భావిస్తున్నాయి. గత కాలం ల్యూటెన్స్ కులీన వర్గాల ప్రాబల్యాన్ని మోదీ దెబ్బతీయగా వాషింగ్టన్ సంప్రదాయ పాలక వర్గాల ప్రాబల్యానికి ట్రంప్ విఘాతం కలిగించారు. వలసకారులకు వ్యతిరేకంగా ట్రంప్ గర్జనలు, భారతీయ ముస్లింలను 'అంతర్గత శత్రువులు'గా పరిగణించే మోదీ మద్దతుదారులలో పూర్తిగా ప్రతిధ్వనించాయి. వలసకారులను నిరోధించేందుకు సరిహద్దుల్లో గోడలు నిర్మించాలని ట్రంప్ మద్దతుదారులు కోరుతుండగా మసీదుల స్థానంలో ఆలయాలను నిర్మించేందుకు మోదీ అనుయాయులు ప్రయత్నిస్తున్నారు. ఒక 'శాశ్వత' శత్రువు కోసం అన్వేషణ అటు ట్రంప్, ఇటు మోదీ మద్దతుదారులను సమ్మోగ్ధం చేస్తోంది, కార్యనిమగ్నులనూ చేస్తోంది. ట్రంప్ మోదీల మధ్య సమాంతరాలను అత్యుక్తులుగా చెప్పుకోనవసరం లేదు. నిజం చెప్పాలంటే వారి మధ్య సదృశాల కంటే వ్యత్యాసాలే ఎక్కువ. ఇరువురి రాజకీయ ప్రస్థానాలు చాలా భిన్నమైనవి. మోదీ ఒక అర్ధ శతాబ్ది కాలంగా రాజకీయాలలో ఉన్నారు. ఆరెస్సెస్ ప్రచారక్‌గా ప్రారంభమై క్రమంగా రాజకీయ సోపానాలను అధిరోహించి ప్రధానమంత్రి పదవికి చేరుకున్నారు. మోదీకి భిన్నంగా ట్రంప్ ఒక విజయవంతమైన వ్యాపారి. బీజేపీ శ్రేణుల నుంచి మోదీ ప్రభవించగా ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష పదవీ అభ్యర్థిత్వాన్ని సర్వోత్కృష్టుడైన 'బయటి వ్యక్తి'గా కైవసం చేసుకున్నారు. మోదీ తనను తాను ఒక హిందూత్వ యోధుడుగా తీర్చిదిద్దుకున్నారు. లావాదేవీలు, ఒప్పందాల విషయంలో అనితరసాధ్యుడైన నేర్పరిగా ట్రంప్ ప్రసిద్ధి పొందారు. మోదీలో భావజాల అభినివేశం పరిపూర్ణంగా ఉండగా ట్రంప్‌లో వ్యాపార కాంక్షలు ఆయన స్వాభావిక ప్రవృత్తిగా ఉండడం కద్దు. ఈ నాయకులిరువురూ వ్యక్తి పూజను ప్రోత్సహించినవారే. ఇరువురిలోను స్వానురాగ ప్రవృత్తి అమితంగా ఉంది. మోదీ తన పదేళ్ల ప్రధాన మంత్రిత్వ కాలంలో తరచు అధికార రాజకీయాల సంప్రదాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించి భారత రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. అప్పుడప్పుడూ తన ప్రత్యర్థులను ఆత్మరక్షణలోకి నెట్టివేసేందుకు దిగ్భ్రాంతికరమైన నిర్ణయాలు తీసుకున్నారు. తద్వారా ప్రత్యర్థులను భయోత్పాతానికి గురిచేశారు. 2016లో పెద్దనోట్ల రద్దు అటువంటి చర్యే. నల్లధనాన్ని సంపూర్ణంగా నిర్మూలించే పేరిట ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారు. విధాన నిర్ణయాల రూపకల్పన ప్రక్రియను చాలవరకు కేంద్రీకృతం చేసినప్పటికీ రాజకీయ ఔచిత్య లక్షణరేఖను మోదీ ఎన్నడూ ఉల్లంఘించలేదు. ఒక పొరుగుదేశాన్ని బెదిరించేందుకు అర్ధరాత్రి సమయంలో మోదీ ట్వీట్ చేయడమనేది ఎన్నడూ జరగలేదు. ఆయన ఆ విధంగా వ్యవహరించడమనేది ఎప్పటికీ జరగని పని అని కూడా నిశ్చితంగా చెప్పవచ్చు. మోదీకి భిన్నంగా ట్రంప్ నిత్యం ఆమోదయోగ్యమైన రాజకీయ ప్రవర్తనా నియమాలకు విరుద్ధంగా వ్యవహరించడం పరిపాటి. అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన వారం రోజుల్లోనే ఆయన ఎన్నో కటువైన ప్రకటనలు చేశారుబీ తీవ్ర పర్యవసానాలకు దారితీసే ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీ చేశారు. అవన్నీ తన ప్రత్యర్థులు, వ్యతిరేకులను గందరగోళపరిచేందుకు, వారిని సవాల్ చేసేందుకు ఉద్దేశించినవేనని మరి చెప్పనవసరం లేదు. అమెరికా అధ్యక్షుడిది అద్వితీయమైన వైయక్తిక వ్యవహారశైలి. రాజకీయ విజ్ఞతకు అందులో స్థానం లేదు. ఎవరేమనుకున్నా ట్రంప్ లెక్క చేయరు. తాను చేయాలనుకున్నది చేసి తీరుతారు. తన నిర్ణయాలకు, చర్యలకు విస్తృత స్థాయిలో ఆమోదం పొందేందుకు మోదీ తప్పక ప్రయత్నిస్తారు. స్వచ్ఛ భారత్ ప్రచారానికి లోగోగా వినియోగించుకునేందుకు మహాత్మాగాంధీ కళ్లజోడును ఎంపిక చేసుకోవడమే అందుకొక నిదర్శనం. ట్రంప్‌కు తన స్వదేశ గతంతో తాదాత్మ్యత లేదు. చరిత్ర గురించిన ఆయన దృష్టి స్వయం ప్రతిష్ఠకు మాత్రమే పరిమితమయింది. ఇప్పుడు మనం అసలు ప్రశ్నకు వద్దాం: ఆ నాటి చెలిమికి ఐదు సంవత్సరాలు అంతరాయమేర్పడిన అనంతరం ఇప్పుడు మళ్లీ పాత స్నేహం కుసుమిస్తున్న సమయంలో డోనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ ఎలా కలిసికట్టుగా ముందుకు సాగుతారు? ఎటువంటి రాజకీయ అనుబంధంలోనైనా మిత్రుడు లేదా భాగస్వామి కంటే తాను తక్కువ స్థానంలో ఉండడాన్ని మన మోదీ ససేమిరా అంగీకరించరు కదా. ఇక ట్రంప్ విషయానికి వస్తే జన నీరాజనాలను మరెవ్వరితోను కలిసి పంచుకోవడానికి ఆయన ఎట్టి పరిస్థితులలోను సుముఖత చూపరు గాక చూపరు. తమ ఉభయులలో తానే గొప్ప అనే అభిజాత్యాన్ని ప్రదర్శించేందుకు ట్రంప్, మోదీ ఇరువురూ తప్పక ప్రయత్నిస్తారు. ప్రతి ఒక్కరినీ సతాయించేందుకు లేదా భయపెట్టేందుకు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమైనప్పటికీ ఆయనతో సమావేశమయినప్పుడు తమ వైఖరి, అభిప్రాయాలను నిక్కచ్చిగా వ్యక్తం చేసేందుకు ప్రధాని మోదీ ఆయన మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులు దృఢనిశ్చయంతో ఉన్నారు. సౌష్ఠవం లోపించిన స్నేహ బంధంగా భారత్%-%అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను పరిగణించాలి. నడుస్తున్న చరిత్రను ప్రభావితం చేయగల శక్తి సామర్థ్యాలు ప్రస్తుతం లేకపోయినప్పటికీ అమెరికా ఇప్పటికీ ప్రపంచ అగ్రగామిగా వెలుగొందుతోంది. అగ్రరాజ్య హోదాను ప్రగాఢంగా కోరుకుంటున్న భారత్, అంతర్జాతీయ వ్యవహారాలలో తనకొక ప్రత్యేక గుర్తింపు, మరింత ప్రాధాన్యాన్ని భారత్ ఎంతగా అభిలషిస్తోందో మరి చెప్పనవసరం లేదు. 'అమెరికా ఫస్ట్' అనే లక్ష్యానికి అనుగుణమైన రీతిలో ఒక సువిశాల లాభప్రద మార్కెట్‌గా భారత్‌ను ట్రంప్ భావిస్తున్నారనడంలో సందేహం లేదు. అయితే భారత్‌ను ఒక విశ్వసనీయమైన వ్యూహాత్మక మిత్ర దేశంగా వాషింగ్టన్ చూడగలదనే ఆశాభావం మోదీకి ఇంకా ఉన్నది. భారత్, చైనాలు అధిక సుంకాలతో బాగా లబ్ధి పొందుతున్న దేశాలుగా ట్రంప్ గట్టిగా భావిస్తున్నారు. తన విలక్షణ శబ్దాడంబరంతో నిరసిస్తున్నారు కూడా. ఇది మనకు ఎంతైనా ఆందోళనకరమైన విషయమే. దౌత్య మర్యాదలు పాటించే ఓర్పు, నేర్పు ట్రంప్‌కు లేవు. సభ్యతా సంస్కారాలకు విరుద్ధంగా వ్యవహరించేందుకు ఆయన వెనుకాడరు. ఆయన ప్రపంచ దృక్పథంలో వాణిజ్య ప్రయోజనాలకు అగ్ర ప్రాధాన్యమున్నది. మరి ఇటువంటి నాయకుడిని మిత్రుల ప్రశస్త మాటలు, పాత స్నేహాలు కదిలిస్తాయా? చెప్పవచ్చిన దేమిటంటే భవిష్యత్తులో భారత్, చైనాలు రెండిటితోనూ తన సొంత షరతులపై వ్యవహరించేందుకు, ఒప్పందాలు చేసుకునేందుకు ట్రంప్ తప్పక ప్రయత్నిస్తారు. ఎందుకు? అమెరికా ప్రయోజనాలు కాపాడేందుకే. ఈ విషయమై ఎవరికీ ఎటువంటి సందేహం ఉండనక్కరలేదు. అమెరికాతో మన సంబంధాలు ఎలా పరిణమించనున్నాయి? ఈ విషయంలో వచ్చే కొద్ది నెలలపాటు భారత్ చాలా జాగ్రత్తగా ఉండాలి. అంతిమంగా జరిగేది మన ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందో లేదో ఇప్పుడే చెప్పలేము. వేచి చూడాలి. ట్రంప్‌తో సఖ్యతకు మోదీ ప్రయత్నిస్తారా? 2019 అమెరికా అధ్యక్ష ఎన్నికల తరుణంలో తనకు బహిరంగంగా పరిపూర్ణ మద్దతునిచ్చిన విషయాన్ని ట్రంప్‌కు ఆయన గుర్తు చేయవచ్చు. పాత స్నేహసరసతలు ప్రస్తుత సంబంధాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయన్నది నిశ్చితంగా చెప్పలేము. సమస్యేమిటంటే తనను తాను గొప్పగా ప్రకటించుకునే రియాల్టీ షోలో

## గిరిజన సంక్షేమ శాఖకు కొత్తగా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎం.ఎం. నాయక్



: సాలూరు మన్యం జిల్లా.. గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారి కార్యాలయానికి వెళ్లి ఆమెను మర్యాద పూర్వకంగా కలుసుకున్నా ఎం. ఎం. నాయక్ . ఈ సందర్భంగా తనకు కొత్త బాధ్యతలు అప్పగించినందుకు మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు నాయక్‌కు స్వాగతం పలుకుతూ, గిరిజన సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. గిరిజన సముదాయాల అభివృద్ధికి తీసుకుంటున్న వివిధ చర్యలను ఆమె వివరించారు. ప్రత్యేకంగా, గిరిజన విద్య, ఆరోగ్య సేవలు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై దృష్టి పెట్టడం ముఖ్యమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎం. నాయక్ గారు, గిరిజన సంక్షేమానికి తన పూర్తి నిబద్ధతను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గిరిజనుల జీవన ప్రమాణాలనుమెరుగుపరిచేందుకు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.

## బొర్రమామిడి పంచాయతీలో చెక్ డాం పరిశీలన



పాచిపెంట మన్యం జిల్లా.. బొర్ర మామిడి పంచాయితీ పరిధిలో గల పెద్దకంచూరు గ్రామానికి గతంలో ద్వారా చెక్ డాము నిర్మాణం జరిగింది. అక్టోబర్ నెలలో తుఫాను కారణంగ చెక్ డాము పాడైపోయింది. మండల వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు. చొరవతో కలెక్టర్ గారికి చెప్పడం వల్ల ఈరోజు ఇరిగేషన్ గారు పరిశీలించడం జరిగింది రిపోర్టు వరకు ప్రతిపాదన పంపిస్తామని ఏఈ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గొట్టూరు భారతి గారు , గొట్టూరు ప్రతినిధి చదల రాజు, రైతులు మాదల రాజు ,జన్ని సోమయ్య, జన్ని కన్నయ్య పాల్గొన్నారు అని ఎంపీటీసీ ప్రతినిధి చదల రాజు తెలియజేశారు.

## పిఠాపురం. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమి పీఠాధిపతి డా, ఉమర్ ఆలీషా



: మాతృ మూర్తి జేహర భేగం 7వ వర్ధంతి సంధ్బంగా అజిమా జహారమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు మరియు రొట్టెలు పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా, అజిమా జహారమ్మ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా వారి సోదరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుద్గరువర్యులు డా? ఉమర్ ఆలీషా మాట్లాడుతూ మాతృమూర్తి శ్రీమతి జహెరాబేగం అమ్మ గారి 7వ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులకు పళ్ళు. పాలు, రొట్టెలు, దుప్పట్లు పంచటం జరిగింది. అనారోగ్యంతో ఉన్న వారికి సహాయంచేస్తే భగవంతునికి సేవచేసినట్లు అవుతుంది అన్నారు. ఇక్కడ ఉ న్న రోగులందరికీ కూడా ఈ స్ఫూర్తిని తీసుకొని మిగిలిన వారు కూడా సహాయం చేస్తే భగవంతుని ఆశీస్సులు పొందవచ్చు అని అన్నారు. అజిమా జహారమ్మ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా మాట్లాడుతూ మా అమ్మ గారు మా మధ్య లేకపోయినా ఎప్పుడూ మా ఆలోచనల్లో వుంటారు ఆమె చేసిన అన్న దానం, వస్త్ర దానం మరెన్నో సేవా కార్యక్రమాలు చేశారు వాటిని కొనసాగిస్తూ అమ్మ గారు అభౌతికంగా మన మధ్యే వున్నారు అనే విధంగా అజీమా జహరమ్మ సేవా సంస్థ ద్వారా ఆమె ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మందికి, కాకినాడ ఉమా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు మరియు శ్రావణి వృద్ధ ఆశ్రమంలో పాలు, పళ్ళు మరియు రొట్టెలు పంపిణీ చేయటం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ పల్లీ సుజాత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బ్రతికి ఉన్న తల్లి తండ్రులనే వృద్ధ ఆశ్రమాల్లో వేస్తున్నారు అలాంటిది ఈరోజు వారి తల్లి గారు వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు అంతే కాకుండా మేము అడగగానే మినరల్ వాటర్ ప్లాంట్ ఇవ్వటం జరిగింది ప్రతీ ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రయాణం చేయాలని కోరుకుంటూ వారి సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు హుసెన్ షా, ఖలీల్ షా, బాదుషా, ఆసుపత్రి సిబ్బంది, పీఠం సభ్యులు రేఖా ప్రకాష్, అల్లవరపు నగేష్, సానబోయిన కృష్ణ కుమార్, పెదపూడి చంటి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న కళాభారతి లో నిర్మలాంజలి ఫెస్టివల్




:విశాఖపట్నం ఒత్తిడితో నిండిన జీవితంలో ప్రశాంతతను ప్రసాదించే మార్గాలలో సహజ యోగం ఒకటి. ఈ క్రమంలోనే ఫిబ్రవరి ఒకటో తేదీ న (శనివారం ) కళాభారతి ఆడిటోరియంలో సహజ యోగ ధ్యానం నిర్వహిస్తారు. "నిర్మలాంజలి ఫెస్టివల్ " పేరిట ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇదే విషయమై నిర్వాహకులు గురువారం మీడియా సమావేశం పెదవాల్తేరు అన్నపూర్ణ కాంప్లెక్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో ఆర్డినేటర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ..మాతాజీ నిర్మలా దేవి సహజ యోగను తొలుత ప్రారంభించని మొత్తం 149 దేశాలలో ఉచితంగా సహజ యోగ ధ్యానం కొనసాగుతోందన్నారు.స్వతంత్ర పోరాటంలో మహాత్ముడుతో కలిసి పోరాటం చేసిన నిర్మలాజీకి 500కి పైగా అవార్డులను అందజేశారన్నారు. 1970 మే 5 న గుజరాత్ లోని నాగోల్ లో సహజ యోగ ప్రారంభమైందని తెలిపారు. మాతాజీ 100 వ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి చేతుల మీదుగా రూ. 100 ల నాణెం విడుదల చేశారని కెప్టెన్ పి.బాబూరావు తెలిపారు. అనంతరం దూరదర్శన్ ఆర్టిస్ట్ నెహావర్మ మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రపంచం నలుమూలల మతాజీ నిర్మలా దేవి సహజ యోగ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని దానిలో భాగంగా ఫిబ్రవరి1 సాయంత్రం 5గంటలకు నిర్మలాంజలి ఫెస్టివల్ పేరిట సాంస్కృతిక మరియు ధ్యాన మహోత్సవం బహిరంగ కార్యక్రమం జరుగుతుంది అన్నారు..భారత దేశ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు కలిగిన కళాకారులు మానవ అంతరాత్మను స్పృశిస్తూ చేసే ప్రదర్శనలు సహజ యోగ ధ్యానములో మధురమైన అనుభూతిని ప్రేక్షకులకు ఈ కార్యక్రమం ద్వారా అనుభూతిని పొందుతారు అన్నారు .డాక్టర్ శేష కుమారి మాట్లాడుతూ..నిర్మలాంజలి ఫెస్టివల్ కార్యక్రమంలో "స్వరంగ్" అనే సంగీత ప్రదర్శన మరియు "కుండలినీ వృత్తాంతము" అనే కథక్ ఒడిస్సీ నాట్యాల జుగల్బందీ నృత్య రూపకము, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అయిన హిందుస్థానీ గాత్ర సంగీతకారుడు కౌశిక్ ఐతల్ ఈ కార్యక్రమంలో ప్రదర్శన ఉంటుందని చెప్పారు..నగర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సహజయోగా ద్వారా లభించే మానసిక ప్రశాంతతను ఆనందాన్ని పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి.శివ రమేష్, వివివివి ప్రసాద్, స్వాతి ప్రియ, ఏల్ వర్మ,సుభాషిణి,మీనాక్షి ప్రసాద్ పాల్గొన్నారు.

# నవధాన్యాల విత్తన బ్యాంకు ను సిద్ధం చేయాలి

: పాచిపెంట మన్యం జిల్లా.. ప్రకృతి సేద్యం చేయాలంటే నవధాన్యాలు కలియదున్నిటమే మొదటి మెట్టని దీనివలన భూమిలో భూసారంగా పిలవబడే సేంద్రియ కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల ఆవశ్యకత మరియు వినియోగం తగ్గుతుందని ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ కే ప్రకాష్ అన్నారు. ముందుగా కర్రివలస మరియు అమ్మ వలస గ్రామాలలో అమలవుతున్న ప్రకృతి సేద్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మరియు కేడర్ తో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించినప్పుడే ప్రకృతి సేద్య ఫలితాలు ప్రజలకు అందుతాయని దానికోసం కృషి చేయాలని సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు . అలసత్వం వహించిన వాళ్లను తొలగిస్తామని తెలిపారు. 365 రోజులు నేలను కప్పి ఉంచాలంటే పీఎండీఎస్ ( ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ) పద్ధతిలో నవధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు. రబీ సీజన్లో నవధాన్యాలను సాగు చేసుకుంటే ఖరీఫ్ సీజన్కు ఆ విత్తనాలు ఉపయోగపడే విధంగా విత్తన బ్యాంకును రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం పీకోనవలస రైతు లీలా ప్రసాద్ తన నాలుగు ఎకరాల కొబ్బరి తోటలో 24 రకాల విత్తనాలతో వేసిన పిఎండిఎస్ నవధాన్య సాగును పరిశీలించారు.



### పీఎండిఎస్ నవధాన్య సాగుతో లాభాలు :

1. సేంద్రియ కర్బన శాతం భూమిలో పెరుగుతుంది. 2. పలు పంటలు వేర్ల వ్యవస్థలు ఉండడం వలన పంటకు కావలసిన అనేక రకాల పోషకాలు అందుతాయి. 3. జీవ వైవిధ్యం పెరగడం వలన మిత్ర పురుగుల సంఖ్య అభివృద్ధి చెందుతుంది. 4. పిఎండిఎస్ నాధాన్య సాగువలన మొండి కలుపుగా భావించే తుంగ గరిక మరియు వయ్యారిభామ వంటి కలుపు అదుపులో ఉంటుంది . 5. రసాయన ఎరువులు పై ఖర్చు తగ్గుతుంది . 6. ఆరోగ్యవంతమైన పంటల అభివృద్ధి జరుగుతుంది . 7. భూమిలో గాలి నీరు సమపాలలో నిలిచి ఉంటుంది. 8. వర్షాధార భూములలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది . 9. భూమి భౌతిక మరియు రసాయన స్వభావం మెరుగుపడుతుంది . కాబట్టి రైతులందరూ ముఖ్యంగా మహిళ సమైక్య సంఘ రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే తిరుపతిరరావు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టంపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి- సిపిఎం డిమాండు



సవరించాలన్న స్పీకర్ ప్రకటనకు ఖండనలి సాలూరు మన్యం జిల్లా..ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో వెంటనే స్పష్టం చేయాలని ఈరోజు జనవరి 30వ తేదీన సాలూరు మండలం బట్టివలస గ్రామంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రెడ్డి వేణు, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి మరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెన్సీలో అభివృద్ధి జరగాలంటే 1/70 చట్టాన్ని సవరించాలని ఉన్న శాసనసభస్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ భూములకు రక్షణ కల్పించే ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. 27వ తేదీన విశాఖపట్నంలో జాతీయ టూరి జము ఇన్వెస్టర్స్ సమ్మిట్ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలు ఆదివాసీల్లో తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏజెన్సీ రాజ్యాంగంలో 5వ షెడ్యూలు కిందకు వస్తుందని తెలిపారు. దీన్ని ధిక్కరించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదని పేర్కొన్నారు. ఇప్పటికే టూరిజం అభివృద్ధి పేరుతో పలు ఉల్లంఘనలు జరుగుతున్నాయని, వీటిని వెంటనేఅరికట్టాలని కోరారు. బినామీల పేరుతో గిరిజన భూముల్లో లాడ్జీలు పెట్టి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు 1/70ని సవరిస్తే గిరిజనులకు భూమి దక్కకుండా పోతుందని, ఏజెన్సీలో లభించే సహజ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎప్పటి నుండో పలు పథకాలు వేస్తోందని వివరించారు. అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు దీన్ని మరింత బలపరుస్తున్నాయని, 1/70 చట్టం 1970లో పెద్దఎత్తున జరిగిన ఆదివాసీ పోరాటాల ద్వారా సంపాదించుకున్నారని తెలిపారు. ఈ చట్టం మూలంగానే గిలిజనులకు ఎంతోకొంత భూమిపై అధికారం వచ్చిందని, 2006-07లో కేంద్రంలో ఉన్న యుపిఎ ప్రభుత్వంపై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి అటవీ సంరక్షణ చట్టాన్ని తీసుకువచ్చాయని వివరించాడు. భూమిపై గిరిజనులకు హక్కులను ఈ చట్టం మరింత బలోపేతం చేసిందని, మోడీ ప్రభుత్వం ఈ నిబంధనలను సడలించి గిరిజనుల నుండి భూములను బలవంతంగా లాక్కోటడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. అలాగే సాలూరు మండలంలో కురుకూటి పంచాయతీలో అదా నీ కంపెనీకి హైడెల్ ప్రాజెక్టు కోసం గిరిజన ప్రాంతాన్ని ఇప్పటికే ధారాధత్వం చేస్తున్నారు. దీనిని గిరిజనులు వ్యతిరేకిస్తూ ఉన్నారు. ఈ స్పీకర్ ప్రకటనకు వ్యతిరేకంగా మనం పోరాడకపోతే గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70 చట్టం రద్దయ్యే ప్రమాదం ఉంది కాబట్టి దీనికి వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మర్రి మసి రాజు వంతల రమేష్ , సాంబ, తులసి గ్రామ ఆదివాసిగిరిజనలంతా పాల్గొన్నారు.

# ప్రజల ఆశీస్సులతో వైసిపి బలోపేతం.

- దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లికి ఘనసత్కారం.
- దక్షిణంలో పలువురికి వరించిన పార్టీ పదవులు.



విశాఖపట్నం : ప్రజలు ఆశీస్సులతో మళ్ళీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. వైసీపీ పార్టీ కోసం కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు అధిష్ఠానం పలు అధ్యక్ష పదవులను అందించిందన్నారు. ఈ మేరకు దక్షిణ నియోజకవర్గంలో నూతనంగా అధ్యక్ష పదవులకు నియామకమైన పలువురు పార్టీ శ్రేణులు గురువారం వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి గజమాలతో సత్కరించి జై జగన్.. జై వాసుపల్లి అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో పార్టీ కష్ట కాలంలో కూడా శ్రమిస్తున్న పలువురి వైసిపి నాయకులను కార్యకర్తలను గుర్తించి అధిష్టానానికి సిఫార్సు చేశారు. ఈ మేరకు జిల్లా వైసీపీ ఇటీవల విడుదల చేసిన పలు పదవులకు దక్షిణం నుండి విశాఖ జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్ , సౌత్ బూత్ లెవెల్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్, వైయస్సార్ టిఎన్టియుసి అధ్యక్షులు రాజ్ పాత్రుడు, సౌత్ బిసి సెల్ అధ్యక్షులు బొండాడ వెంకటరమణ, సౌత్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ షకిల్, సౌత్ మహిళా విభాగం అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ అంగనవాడి వింగ్ అధ్యక్షులు కొంతాల కృష్ణవేణి, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు మహేష్, సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కడియం ప్రసాద్, సౌత్ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు గోరపాటి శివ ఎన్నికయ్యారు. వీరంతా వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలతో నిరంతరం కృషి చేయడం గుర్తించడంతో పలు పదవులు వరించాయి. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడం వైకాపా కి కొత్త ఏమీ కాదన్నారు. కూటమి ప్రభుత్వం అబద్దాలతో అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేక పోయిందన్నారు. పైగా జగనన్న నేరుగా అందించిన పథకాలు, సచివాలయాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. వాలంటీర్లకు 10,000 పెంచుతామంటూ ఉద్యోగాల్లోంచి తీసేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ లో ఒక్క సిక్స్ కొట్టలేని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటల గారిడీతో మభ్యపెడుతుండడం ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. అందుకే మళ్ళీ జగనన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. మళ్లీ వైసీపీకి పూర్వవైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## తీసుకున్న పర్మిషన్ ఒక్కటి కట్టింది మరొక్కటి ..

నాల కబ్జా చేసి బహుళ అంతస్తుల భవనం అక్రమ నిర్మాణం ..

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు ..



తెలంగాణ బ్యూరో : తెలంగాణ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘట్కేసర్ టౌన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి, ఘట్కేసర్ నుండి ఎదులాబాద్ వెళ్ళే రోడ్డులో అండర్ పాస్ వద్ద భారత్ పెట్రోలియం పెట్రోల్ పంపు పక్కన సర్వే నెంబర్ 310 మరియు 400 లో ప్లాట్ నెంబర్ 11లో ఇంటి నిర్మాణం కోసం మున్సిపల్ అధికారులు స్టిల్ట్ పార్కింగ్ మరియు మరో 2 ఫ్లోర్లు పర్మిషన్ ఇచ్చారు, కానీ నిర్మాణదారులు ఏకంగా పక్కనే ఉన్న నాలను కబ్జా చేసి స్టిల్ట్ పార్కింగ్ వదలకుండా మున్సిపల్ అధికారులు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలను ఉల్లంఘిస్తు బహుళ అంతస్తుల భవనం నిర్మించారు, ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తుంది, 2024వ సంవత్సరం డిసెంబర్ నెలలో ఇదే అక్రమ నిర్మాణం విషయమై మున్సిపల్ అధికారులు సదురు నిర్మాణదారులకు తూతూ మంత్రంగా నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు, ఈ అక్రమ నిర్మాణం పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా సదురు నిర్మాణదారులు మున్సిపల్ అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి ? ఏది ఏమైనప్పటికీ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ సీడీఎంఏ అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ....

## సీతం కళాశాల ఆధ్వర్యంలో కిక్ బాక్సింగ్ పురుషుల జట్టు ఎంపిక




: విజయనగరం :స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన జేఎన్టీయూ గురజాడ వి జ య్ ం న గ్ ం ం యూనివర్సిటీకి చెందిన పురుషులకు కిక్ బాక్సింగ్ జట్టు ఎంపికకు పోటీలు నిర్వహించినట్లు ఒక ప్రకటనలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి తెలిపారు. ఈ పోటీల్లో సుమారు 70 నుంచి 80 మంది క్రీడాకారులు లోకిక్ మరియు పాయింట్ గేమ్ లో వివిధ వెయిట్ క్యాటగిరి లో పాల్గొన్నారు. చివరగా ఈ పోటీల లో ఏడుగురు క్రీడాకారులు వివిధ కళాశాల నుండి అఖిలభారత అంతర్ విశ్వ విద్యాలయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు పంజాబ్ లోని గురుకాశి యూనివర్సిటీలో ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయి, జాతీయస్థాయి క్రీడాపోటీలు ప్రతి సంవత్సరం తరచుగా నిర్వహిస్తామని ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు పై స్థాయికి చేరి కళాశాలకు మరియు జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు యూనివర్సిటీ సెలక్షన్ కమిటీ పరిశీలకుడుగా రఘు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సూర్యనారాయణ రాజు, నేషనల్ రిఫరీ సుమన్, నేషనల్ కోచ్ లు ప్రవీణ్, నూకరాజు బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేశ్వర రావు, శ్రీదేవి మరియు సి.ఎస్.ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రతి పంచాయతి లో ప్రతి రోజు ఉపాధి పనులు జరగాలి

ఉన్నది రెండు నెలలే

ఉపాధిహామీ పనులపై కలెక్టర్ సమీక్ష



విజయనగరం, : ప్రతి గ్రామా పంచాయతి లో ప్రతి రోజు ఉపాధి పనులు తప్పక జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ పనులు, పనిదినాల కల్పనపై ఎం.పి.డి.ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం కలెక్టర్ సమీక్షించారు. ఉన్నది రెండు నెలల గడువేనని , ఈ ఏడాది లక్ష్యాలను పూర్తి చేయక పోతే వచ్చే ఏడాదికి నిధులు రాకపోవచ్చునని, పేద ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదని స్పష్టం చేసారు. అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. . రేపటినుంచి ప్రతీ గ్రామంలో ఉపాధి పనులు జరగాల్సిందేనని, ప్రజలకు విస్తృత స్థాయిలో పని కల్పించాలని, వంద రోజుల పని కల్పన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇకనుంచీ ఈ పనులపై ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా సమీక్షిస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయి లో ఖాళీగా నున్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ లను వెంటనే పూరించడానికి అవసరమగు చర్యలు తీసుకోవాలని డ్వామ పి.డి. శారదా దేవికి ఆదేశించారు.



## ఎస్.కోట సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయ సేవా సంస్థ కార్యదర్శి



: విజయనగరం జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ చక్రవర్తి గారి యొక్క ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీ టీ.వీ రాజేష్ కుమార్ గారు శృంగవరపుకోట ఉపకారాగారమును మరియు ఉపకార గారంలో కొనసాగుతున్న జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను నేడు ఆకస్మిత తనిఖీ చేయడం జరిగింది. ఆకస్మిక తనిఖీలో భాగంగా సిబ్బంది నిర్వహించే విధులు ,ఖైదీలకు కల్పిస్తున్న సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత మరియు ఖైదీలకు అందజేయాల్సిన ఉచిత న్యాయ సేవలు అంశాలను గురించి ఆరా తీయడం జరిగింది. జై లేగలేడి క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు న్యాయవాదులు మరియు పేరా లీగల్ వాలంటీర్లను నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వం తరఫున ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందని దీనికి సంబంధించిన వివరాలను సబ్జైల్ సూపర్నెంట్ ద్వారా గాని లేదా జైలు సందర్శక న్యాయవాదికి గాని ఒక దరఖాస్తును అందజేయడం ద్వారా ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులును నియమించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710